www.prepp.in

Prepp
Your Personal Exams Guide

SET-4

Series SGN

Code No. 50

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **7** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **13** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **7** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **13** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

తెలుగు తెలంగాణ

TELUGU TELANGANA

సమయం : 3 గంటలు | *మొత్తం మార్కులు : 100*

Time allowed : 3 hours | *Maximum Marks : 100*

Prepp
Your Personal Exams Guide

విభాగం – ఎ

1. ఈ కింది వానిలో ఏవైనా **రెండింటికి** గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి. $2\frac{1}{2} \times 2 = 5$

(i) నీ గిజిగాని నామకము నీతెలి వింబ్రక
టించుగూ డు నీ

(ii) వెఱనకుమో కుమార పదివేల
విధంబులనైన నిన్నునే

(iii) నీవు చెప్పిన మాటలు నిర్మలములు

(iv) అతడానాత పరంపరా పరిమళ
వ్యాపారలీలన్ జనా

2. క్రింది వానిలో **రెండింటికి** అలంకారం గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : $5\times2=10$

(i) మా గురుదేవుడు నా అజ్ఞానాంధకారమును తన విజ్ఞాన తేజస్సుతో వెడలగొట్టెను.

(ii) దేవాలయ గోపురాలు చుక్కలుతాకు చున్నవి.

(iii) గొప్పవారితో కలిసి ఉండటంవల్ల అల్పులకు కూడా గౌరవం లభిస్తుంది. పూలతో పాటు దారం కూడ తలకెక్కుతుంది కదా !

(iv) యుద్ధరంగంలో రుద్రమదేవి కాళిక వలె విజృంభించి శత్రు సంహారం చేసింది.

3. ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని చదివి తెలుగు లోనికి అనువదించండి : *8×1=8*

Environment sustains life. Discretion distinguishes man from animals but he seems to have lost this faculty. In the name of industrialization and urbanization, his indulgence in reckless degradation of the environment has already upset the delicate balance in the eco-system. Felling forests, polluting air, water and soil have led to global warming which again has a cascading effect on the environment. If the onslaught continues, the dooms day is not far. Very soon the Earth will become barren and hostile leading to the extinction of many more species of trees, birds and animals. Future generations will see these beautiful creatures only in museums. In the absence of trees they would carry O_2 cylinders perhaps !

విభాగం – బి

4. ఈ కింది గద్యాంశాన్ని చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి : *2×5=10*

ధనమేమూలము జగతికి, "ధనమేమూలంబు సకల ధర్మంబులకున్" అని వేమన నుడివినట్లు ఈ లోకంలో ధనమున్నవాడే సకల ధర్మాలాచరించేవాడన్న మాట అతడే బలవంతుడు మాన మర్యాదలు గౌరవ ఆదరాలు ఆ "దనికుని" త రువాతే ఎవరికైనా ! మహా కవులు, గాయకులు, విద్యావంతులు, ప్రజ్ఞాశీలురు, ధీరులు, వీరులు, ఒక రేమిటి అంతా గల గల కాసుల బానిసలే ! కాబట్టి ధనవంతుడే సర్వశ్రేష్టుడు. పౌరుషం, మేధా సంపత్తి, బంధుమిత్రులు, సేవకాజనం సకల సౌభాగ్యలు ధనవంతునికే గదా !

ధన సంసాధనలో, దాని రక్షణలో కూడ దుఃఖంఉంది. దాని వినాశన విషయంలో ఇంకొక దుఃఖమూదాగి ఉంది. స్థాయికి మించిన ధనసంపాదన

ప్రమాదకరం. ప్రేమతో కూడినదానం, గర్వంలేని జ్ఞానం, క్షమతో కూడిన శౌర్యం, త్యాగ యుక్తమైనధనంలో కంలో దుర్లభం గదా !

ధనం లేనప్పుడు నిరంతర దుఃఖం, ఆవేదన కలుగుతుంది. క్రమంగా బుద్ధి మందగించి సర్వశక్తులూ వేసవి కాలంలోని జలాశయాలవలె క్షీణించి, ఆపదల కుదారి తీస్తాయి. దారిద్ర్యం అనేది వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరించి, స్వేచ్ఛా రహితుణ్ణి చేస్తుంది. ఆ దుఃఖం యావజ్జీవం వేదనాకరం. ధనం ఉన్నంతవరకు వదలక వెంటతగిలే బంధు మిత్రులుగాని, సేవకా జనంగాని, పేరుప్రతిష్టలుగాని, ఇతర పరివారంగాని, "ధనం" నశించిన మరుక్షణం అంతర్ధానమై పోవడం మహా విచిత్రమైన విషయం.

ప్రశ్నలు:

(i) లోకంలో దుర్లభమైనవి ఏవి ?

(ii) ధనవంతుడు సర్వశ్రేష్ఠుడెలా అవుతాడు ?

(iii) మహా విచిత్రమైన విషయం ఏమిటి ?

(iv) దారిద్ర్యం ఎటువంటిది ?

(v) "దనము" ను గూర్చి వేమన ఏమన్నాడు ?

విభాగం – సి

5. ఈ కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *10×1=10*

(i) క్రీడలువాటి ప్రయోజనాలు

(ii) స్వచ్ఛభారత్ – పౌరుల పాత్ర

(iii) సమాచార హక్కు చట్టం

విభాగం – డి

6. ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **నాలుగింటికి** ఏకవాక్య / పదరూపంలో సమాధానం రాయండి : *1×4=4*

(i) చరిత్ర అంటే ఏమిటి ?

(ii) భారతీయ భాషల శబ్ద జాలం ఎక్కడ నుండి పుట్టు కొచ్చింది ?

(iii) నలి మెల భాస్కర్ జన్మస్థలం ఏది ?

(iv) లక్నో రెసిడెన్సీపై దాడికి పాల్పడినది ఎవరు ?

(v) భాష ఏ సంస్కృతికి వచో రూపం ?

(vi) "గుండీ" అనే పదం ఎలా వచ్చింది ?

7. ఈ కింది ప్రశ్నలలో ఏవైనా **రెండింటికి** నూట ఇరవై పదాలలో సమాధానాలు రాయండి : *5×2=10*

(i) భాష – చరిత్ర – సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి ?

(ii) మానవత అంటే ఏమిటి ? సి.నా.రె. కవిత్వంలోని మానవతా భావాలను విశ్లేషించండి ?

(iii) సంస్కృతి అంటే ఏమిటో విపులంగా రాయండి ?

(iv) మాతాజీ మహారాణి, మేడం బికాజీరుస్తుం కామాల పోరాట స్ఫూర్తిని వివరించండి ?

8. క్రింది వాటిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థంవ్రాసి తాత్పర్యాన్ని పేర్కొనండి : *8×1=8*

(i) నీతి పథంబునన్ బ్రదుక నేర్చుట
యుత్తమ భంగి; శౌర్య సం
జాతములై కరంబలరు సంపద
లొందుట మధ్యవృత్తి; య
స్పీతములైన భారవహ జీవనముల్
దలపం గనిష్ఠముల్;
నీతికి బాహ్యులైన, ధరణీవర !
మెత్తురె వారి నుత్తముల్ ?

(ii) దక్కెను రాజ్యమంచు నకటా ! యిటు
తమ్ముని భాగమీక, నీ
వెక్కటి మ్రింగ చూచె; దది మెట్లరుగున్,
విను, మీను లోలతన్
గ్రక్కున నామిషంబుచవి, గాలము
మ్రింగిన చాడ్పునూవె; యి
ట్లుక్కివుడైన నీ కొడుకు నుల్లము
నున్నటు లాడఁగూడునే ?

9. కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాలను రాయండి : *3×1=3*

(i) ధర్మ సుతు చందమును విదితంబునీకు.

(ii) తల్లి పాముల నేల ధరియింప నిచ్చు ?

Prepp
Your Personal Exams Guide

10. ఈ కింది వానిలో **ఒక** దానికి నూట యాభై పదములలో సమాధానం రాయండి : *8×1=8*

(i) "రవ్వల పతాక" కవితా సారాంశాన్ని తెలుపండి.

(ii) బెజ్జమహాదేవి పరమశివుని కుమారునిగా భావించి సేవించిన విధానాన్ని తెలుపండి.

(iii) విదురుడు ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులు ఏవి ?

11. ఈ కింది వానిలో **ఒక** దానికి నూటయాభై పదాలలో సమాధానం రాయండి : *8×1=8*

(i) అహింస గెలుపును చర్చించండి.

(ii) రామయ్య వ్యక్తిత్వాన్ని వివరించండి.

12. ఈ కింది ప్రశ్నలలో **ఒక** దానికి నూట యాభై పదాలలో సమాధానం రాయండి : *8×1=8*

(i) నా తెలంగాణ కోటి రతనాల వీణ అని ఎలుగెత్తి చాటిన దాశరథి కృష్ణమాచార్యను గురించి వివరించండి.

(ii) తెనాలి రామకృష్ణకవి కవితావైభవాన్ని గురించి తెలపండి.

(iii) శ్రీ శ్రీ కవితా ప్రతిభను తెలపండి.

13. ఈ కింది వానిలో ఏవైనా **రెండింటికి** నూరు పదాలలో సమాధానాలు రాయండి : *4×2=8*

(i) ఏదైనా ఒక నీతి శతకాన్ని గురించి ఉదాహరణలతో వివరించండి.

(ii) నాటక లక్షణాలను, విశిష్టతను తెలపండి.

(iii) నవలా స్వరూప స్వభాన్ని తెలిపి, దాని వికాశదశను విశ్లేషించండి.

(iv) భక్తి శతకాలలో ఒకదానిని గురించి ఉదాహరణపూర్వకముగా వివరించండి.